


రాష్ట్రరథసారథి జనార్దనుడు

జ్యోతి

21-12-'90

పినాకి తీరం

ఎన్నోళ్లకు, ఎన్నాళ్లకు?

ఎన్నోళ్ళు ఎన్నాళ్ళు ఎంతకాలానికి అంటే చెప్మా, తెయ్యది వాస్తే 1978 మార్చి 10వ తారీకు ఆదివారమున్న పార్లమెంటులు; 1990 నవంబరు 17 వేద నాటికి పూర్తయిపోవాలే అయినా అంతకు మందే అనంతపురంలో ఒకరు లేదా ఇద్దరు పెంకెటోళ్లకి ఆ పుస్తకాన్ని వేయడం కుండా మానకపోయేను. ఆదివరకటి సంగతులు అంతకంటే మనోజ్ఞంగా ఊరిస్తున్నా ఆవేశాన్ని అదుపులో పెట్టుకుని ఎంతో కడకు గుట్టుకు వేరుకున్నాము. పార్టీపెళ్ళ అనంతరం పెద్దాయన; వాయకత్వం పెళ్ల మొక్కుబడి లక్ష్మీ విలేయతలు; ఒకే మార్గాన ప్రత్యామ్నాయాలేని నడక, వింకడవడం, సహనం, ధైర్యం, గంభీరత, వ్యూహచతురత; ప్రతిభ, ప్రజ్ఞ సమృద్ధత; ధీరోదాత్తమనుకునేవం, వాయకత్వ లక్షణం... ఈ పదాలన్నీ జన్మారెడ్డి అభిమానుల అభిమానులకు అవధ్రతలయ్యాయి, అవధ్ర లయ్యాయి, శాపాలుగా పరిణమించాయి. కాని ఈ లోకంలో రాజకీయాలలో మంచికో అంతంలేదు పదవులు కట్టిపెట్టి నిమయం వెయ్యలంటే? చచ్చే గడియ వరకూ పదవులకోసమే పాకులాడుతూ మానవజీవిత పరమావధిగా భావించేవాళ్లు పరిక మనోభావాలు శ్రీ జన్మారెడ్డి రెడ్డి రమ్యవాణిగా వెలువడుతున్నాయి; పదవులా అభిమానిస్తున్నాము.

జన్మారెడ్డికి వాదమందిరి ఈ పదవి మంత్రిగా మరికొంచెం వెలిగిందేమో రాజకీయపు కక్షిల కడలిలో దారుణ్ణి కుండా ఆత్మశక్తిని కేంద్రీకరించుకుని మానుకుంటూ విజయం దిక్కుగా అంచి అంచి ఎంచి ఎంచి కడకు గుట్టుకు వేరుకున్నాము. పార్టీపెళ్ల అనంతరం పెద్దాయన; వాయకత్వం పెళ్ల మొక్కుబడి లక్ష్మీ విలేయతలు; ఒకే మార్గాన ప్రత్యామ్నాయాలేని నడక, వింకడవడం, సహనం, ధైర్యం, గంభీరత, వ్యూహచతురత; ప్రతిభ, ప్రజ్ఞ సమృద్ధత; ధీరోదాత్తమనుకునేవం, వాయకత్వ లక్షణం... ఈ పదాలన్నీ జన్మారెడ్డి అభిమానుల అభిమానులకు అవధ్రతలయ్యాయి, అవధ్ర లయ్యాయి, శాపాలుగా పరిణమించాయి. కాని ఈ లోకంలో రాజకీయాలలో మంచికో అంతంలేదు పదవులు కట్టిపెట్టి నిమయం వెయ్యలంటే? చచ్చే గడియ వరకూ పదవులకోసమే పాకులాడుతూ మానవజీవిత పరమావధిగా భావించేవాళ్లు పరిక మనోభావాలు శ్రీ జన్మారెడ్డి రెడ్డి రమ్యవాణిగా వెలువడుతున్నాయి; పదవులా అభిమానిస్తున్నాము.

వి వ్యక్తి కూడా ఎత్తుకుంటూ అనుభవాలే, పరిణామమిమ్ముడు కాలేదు. పాదాలు మానవమాత్రం. దానివి పదరించు కోవడం కీడుతుంట లక్షణం. పదవి ప్రాప్తి కాని, మరేవిధైనా కాని ప్రయత్నం పుండవలంటే కాని, కాలం కలిసిరానే, సమయం పరిపక్వత చెందినే కేవలం ఆరాట పడినందువల్ల, ఆంధ్రాలని తెందినందువల్ల ఫలితం పుండదు. ఆ రహస్యాన్ని జన్మారెడ్డి అనుభవంమీద గ్రహించాడు. అందువల్లనే ఈ పంచత్వరం పాటు ఎంత ఆచరించినా, ఎంత రిస్కు ఉన్నినా, ఎంత ప్రత్యక్షం చేసినా అయన బహిరంగంగా తెన్నారెడ్డిని ఒక్కమాట అనలేదు, ఆయని తైలరి విధానాలను విమర్శించ లేదు. ఆట్లని అయనకు రాహాం అనలేదు. ఆయనించికి ఒక్కసారి పోలేదు. ఆయనా అనుమీయుడే, కాని ఏనాడూ అనుమతి వాదుల ఏమాచేలకు పోలుకాలేదు. అనుమతి వాదంతో కలసి నడవలను తేయలేదు. అయన రృష్టి ఇక్కడలేదు; చెప్పిన మాట వింకెట్టుకుంటా నన్న రాజీవ్ గాంధీ మీద గురి పుంచాడు; ఆ ఖరుకు పదవి పొందాడు. ఇంతకాలం తర్వాత; ఇన్ని ఏపలతలతర్వాత పదవి పొందడం గొప్ప విశేషమీకాదు; తన గంభీర వర్తనతో ఈ పంచత్వర కాలంలో ప్రజలలో పంపాయింపుకున్న కీర్తి ప్రతిష్ఠలతో పొందడమే జన్మారెడ్డి ప్రత్యేకత. ప్రజల సన్మానంతో పదవి వంకరించ గలగడం అది వాలుగు కాలాలపాటు కొన పొగుతుందనుకు పుదవంకేతం.

శ్రీ జన్మారెడ్డి మూడు సమయంలో ముఖ్యమంత్రి కాలేదు; మంచి వారవత్వంతో, ప్రశాంత సమయంలో రాష్ట్ర ప్రయోజనాలకి రరపారరి కాలేదు. ఏపీ రామారావుగారు విడేకువుగా సన్మానం పొయిన సమస్యలు, ఒక పంచత్వరపు డ్యూర్ తెన్నారెడ్డి దుర్మార్గ భూయిష్టమైన పాలనతో మూపోయాయి. డ్యూర్ తెన్నారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అయస్కాన్తమ క్రుంగదీశాడు. అయన సన్మానం పొయిన సమస్యలోన్నో జన్మారెడ్డిని తొడతట్టి సవాల్ చేస్తున్నాయి; మీపం రిప్ప కుప్పకి పిలుస్తున్నాయి. తెన్నారెడ్డి పాయంతో భగ్గుమని ఆకాశానికెగిసి మత వైమనస్యం మంటలు ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నాయి. అవి త్వరలోనే పల్లారి పోవచ్చు. కాని ఆవులమ ఆస్తంను కోల్పోయి పించిన్నన్న ఆ బాధితుల హృదయాలలోని మంటలు వల్లగోదెప్పుడు? వారి గాయాలు మానేదెప్పు? వాటికి చిట్టి పెమిటి? వైద్యులెవరు? ఈ గురుతర బాధ్యత జన్మారెడ్డిమీద పడింది. దీనికి మించింది, రాష్ట్రాన్నంతటనీ కలవరపరుస్తున్నది ప్రత్యక్ష పోరాటం పరకు బలపడిపోయిన సమస్యలు.



తనను ఇంతవాణ్ణి చేసిన తల్లి ఇందిరమ్మకు ముకళిత హస్తాలతో, భక్తి ప్రపత్తులతో నమస్కరిస్తున్న జన్మారెడ్డి

సమస్య తెలంగాణా తగలబడిపోతుంటే తెన్నారెడ్డిగారు తారాజు ప్యాకెట్‌లో పీణాపాడనా వినోదమే సన్మాళ్లు సమస్యను ప్రజల మానానికి పదిలిచేశాడు. అది రాష్ట్రం పాలిట బ్రహ్మాస్త్రమగా తయారైంది. పంజాబ్, కాశ్మీర్ సమస్యలకు సమాత్రం తీసిపోని భయంకర రాజకీయ సమస్య ఇది. ఇప్పుడు జన్మారెడ్డి ఈ రాష్ట్రం తో తంపడాల్, రాజీనామా వంకల్పం బహిరంగమైన తర్వాత రాజీనామా సమర్పించడానికి రెండు రోజులు గడువు తీసుకొని ఆకర్షణంలో పీతి మాలిన తనంగా తన అనుయాయులకు పదవులు పందారంచేసి, జన్మారెడ్డిని అడకత్తెరలో ఇరికించి పోయాడు డ్యూర్ తెన్నారెడ్డి. మళ్ళతి పర్గ విన్యాసంలో పంపకం సమస్య. దీన్ని కాంగ్రెస్ దొరికి పెద్దలం పెత్తనం చెలాయింపు మరో పంకటమైన సమస్య. ఇవన్నీ కాక

- కొరవ 18 పేజీలో

Tirumala TirupatiDevasthanams-Tirupati

Tender -cum - Sale Notice

The T.T.Devasthanams has proposed to sell away the mentioned in the schedule below at T.T.D. kalyana Mandapam. Dargamitta.Nellore on 31-12-1990 at 11 00A.M. in public auction intending persons are requested to deposit a sum of Rs. 2,000/-(Rupees two thousands only) and participate in the auction. Sale conditions can be had from the office of the executive officer, T.T.Devasthanams,during office hours or can be ascertained from the officer conducting the sale on the spot at T.T.D. Kalyanamandapam, Nellore. Intending persons are requested to send their acceptable rates for purchase on or before24-12-1990 positively by post to the Executive officer,TTD,Tirupati.

SCHDULE

Nellore District and Mandalam,Nellore Town Bit-1 house plot bearing No.449 in survey No.1904 to an extent of 222-969 sq. meters 33 1/3 Ankanams bounded on the North by plot No.448 East by Road South by Road and West by plot No,414

- Excutive officer



శుభాకాంక్షలు

శ్రీ యన్.జనార్దనరెడ్డి

గారు

రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన సందర్భంలో వారికి మా శుభాకాంక్షలు

పి.వెంకట్రామిరెడ్డి(దాని)
s/o.పి.వి.కృష్ణారెడ్డి
DM&HO నెల్లూరు



శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో డిప్లొంకన్‌తో పట్టభద్రుడై డల్లాస్ (అమెరికా)లోని నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ 'ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్'లో ఉన్నతవిద్య నభ్యసించుటకు 22 తేది బయలు దేరివెళ్ళు సందర్భంలో, నాసోదరుడు నారపరెడ్డి కోదండరామరెడ్డి నెల్లూరు గారికుమారుడు

నారపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి గారికి

శుభాకాంక్షలు తెలుపు తున్నాము.

-నారపరెడ్డి జయరామరెడ్డి, సర్పంచ్, మైపాడు

పార్టీలో జనార్దన ప్రభంజనం

ఏ ముఖ్యమంత్రికీ ఈ ఆదరణ లభించలేదు

జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. డిసెంబర్ 17 తేది ఉదయం 11-45 గంటల శుభవేళ రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా, గంభీరంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో, పదేళ్ళ నుంచి చేస్తున్న పరిశ్రమ ఫలించింది; చిరకాలవాంఛితం తీరింది; కల నిజమైంది.

జనార్దనరెడ్డి వరకు ముఖ్యమంత్రిత్వమనేది నిజంగానే ఒక కల- సుందర స్వప్నం. పదేళ్ళ నుంచి అది అందినట్లే అంది, అందకుండా ఎన్నిసార్లు జారిపోయిందో! ఊరించి, ఊరించి, మురిపించి మరపించి, గుబులుపుట్టించి, చేతికి చిక్కి, నోట్లో చిక్కి, చేజారిపోయేది ముఖ్యమంత్రిత్వమనే కన్యాస్వప్నం. పీటలమీద పెళ్ళి నిల్చిపోయిన చందంగా కూడా, ప్రమాణ స్వీకారానికి గ్రీన్ సిగ్నల్ రాలేక రాజధాని చేరలోగా రెడ్‌లైట్ పడిన సందర్భాలు వున్నాయి.

ఎప్పుడు ముఖ్యమంత్రిత్వం కోసం ప్రయత్నించినా, జనార్దనరెడ్డి రాజకీయ జీవితం శాపగ్రస్తమైన కర్ణుడి చరిత్రను తలపింపచేసేది. ఆరుద్ర చెప్పినట్లు ఆయన ఎక్కాల్సిన రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటైనట్లు కన్పించేది. ఇందిరమ్మ ఆశీస్సు పొందికూడా పదవి పొందలేని దురదృష్టవంతుడన్పించుకున్నాడు. జనార్దనరెడ్డిని ఒక్కడ్నీ ఒక ప్రక్క నించబెట్టి, రాష్ట్రంలోని అతిరథ, మహారథులంతా మరొక ప్రక్క నిలబడి వచ్చిన అవకాశాలన్నింటినీ తమ శక్తియుక్తులన్నింటినీ వాడి విధ్వంసం చేసేవారు. తల ఎత్తి చూసే అవకాశం కల్గినప్పుడల్లా, నిర్దాక్షిణ్యంగా అణగద్రొక్కి మాపేవారు.

పరాజయం తర్వాత పరాజయం, పరాభవం తర్వాత పరాభవం, ఆశాభంగం తర్వాత ఆశాభంగం, నిరాశ, నిర్వేదం, నిస్పృహ ఒకదాని వెంట ఒకటిగా తరుము కొని వచ్చినా లెక్కచేయకుండా, ధైర్యం కోల్పోకుండా, అలుపన్నది లేకుండా, శ్రమను లెక్కచేయకుండా పోరాడబట్టి,

రసవత్తరంగా నడచిన నాయకుని ఎన్నిక తతంగం

పట్టుదలతో ప్రయత్నించ బట్టి, పంతంతో పయనించ బట్టి జనార్దన రెడ్డి చిరకాల వాంఛితం ఈనాటికి ఈడేరింది.

ఎప్పుడు ముఖ్యమంత్రి పదవికి పోటీ ఏర్పడినా, జనార్దనరెడ్డి అపహాయశూరుడి వలె, పద్మవ్యూహంలో అభిమన్యుడివలె పోరాడేవాడు. ఢిల్లీ, హైదరాబాద్‌ల మధ్య అనుపాపినట్లు తిరిగేవాడు; రోజుల తరబడి హస్తినాపురిలో తిష్టవేసేవాడు. అందరినీ ప్రసన్నులను చేసుకోవడానికి అన్ని మార్గాలూ అన్వేషించేవాడు. కాని ఈ సారి అదుకు పూర్తిగా విరుద్ధంగా జరిగింది. జాతకం తారుమారైంది. గతంలో జరిగిన రాజకీయ రణరంగాలలో ఆయన వీరాభిమన్యుడు; ఈ పర్యాయం ఆయన వీరార్జునుడు.

చెన్నారెడ్డి రాజీనామా వార్త బయటకు పొక్కినప్పటి నుంచి నూతన నాయకుడిగా జనార్దనరెడ్డి ఒక్కడిపేరే ప్రచారంలోకి వచ్చింది. నాయకత్వం పోటీకి పార్లమెంట్ సభ్యులు అనర్హులని ఎఐసిసి పరిశీలకుడు శ్రీ.వి.ఎన్.గాడ్గిల్ ప్రకటించడంతో వందకు మించిన అసమ్మతి వాద ఎమ్మెల్యేలందరూ ఒక్కుమ్మడిగా జనార్దనరెడ్డి పేరు పలవరించడం ప్రారంభించారు. చెన్నారెడ్డి రాజీనామా తదనంతర పరిణామాలపై 14 తేదినుంచే ఢిల్లీలో చర్చలు ప్రారంభమైనాయి. రాష్ట్రంలో వున్న సంక్షుభిత పరిస్థితుల దృష్ట్యా సమర్థుడైన నాయకుడ్ని ఎంపిక చేయాలనే ఆలోచన అధిష్టాన వర్గానికి కలిగింది. ఆంధ్రనాయకు లందరి పేర్లు వారు పరిశీలించారు.

అయితే 14తేది సాయంత్రం గోవా పర్యటన నుంచి తిరిగి వచ్చిన హెచ్.కె.ఎల్. భగత్ ఆలోచనలకు బ్రేక్‌వేసి, ఎన్నికల సమయంలో రాష్ట్ర పి ఎల్ పి నాయకత్వాలకు పార్లమెంట్ సభ్యులను పంపడం జరగదని పార్టీ తరఫున హామీ ఇచ్చామని, కర్ణాటకలో కూడా అదే పద్ధతి అనుసరించామని, అందువల్ల ఇప్పుడు వేరే ఆలోచన చేస్తే పార్టీ మాటల పట్ల ప్రజలలో విశ్వసనీయత లోపిస్తుందని చెప్పాడట. దానిపైన మంగుళూరు వెడిన నాయకులు చివరకు అదే నిర్ణయం తీసుకొని, కొన్ని మార్గదర్శక సూత్రాలు ప్రకటించి, ఎమ్మెల్యేలు మాత్రమే పోటీకి అర్హులని స్పష్టం చేసేశారు.

రాజశేఖరరెడ్డితో వున్న వ్యక్తిగత మనస్పర్థల తోనే హెచ్.కె.ఎల్.భగత్ పట్టుబట్టి, ఈ నిర్ణయం చేయించారని వినికిడి. ఎమ్పీలు కూడా పోటీకి అర్హులని చెప్పివుంటే, పరిస్థితి వేరొక విధంగా వుండేది. కేంద్రంలో వున్న ఆంధ్ర నాయకులందరికీ మనసు ఉరకలాడి వుండేది.

ఢిల్లీ నుంచి ప్రకటన వెలువడగానే శ్రీ ఎన్.జనార్దనరెడ్డి ఇల్లు పెండ్లికళతో కళకళలాడడం మొదలు పెట్టింది. అధికారులు, అనధికారులు పోటీలుపడి వచ్చి అభినందించడం ప్రారంభించారు. సాయంత్రానికి జనం సంఖ్య పెరిగిపోయింది.

16 తేది ఉదయం ఢిల్లీ నుంచి హెచ్.కె. ఎల్ భగత్, మూపనార్, ఎ.కె.ఆంటోని హైదరాబాదుకు చేరుకున్నారు. మరికొద్ది సేపటికి జనార్దనపూజారి వచ్చారు. వీరికి ముందుగా చెన్నారెడ్డి వర్గానికి చెందిన మాజీమంత్రి శ్రీ ఈశ్వర కుమార్ ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చి, తమ వాదనలు విన్పించారు. అక్కడేమి జరిగిందోకాని, కేంద్ర పరిశీలకులు సిఎల్‌పి సమావేశం సంగతి ప్రస్తావించకుండా, నేరుగా గాంధీభవన్‌కు వెళ్ళి, శాసన సభ్యుల అభిప్రాయ సేకరణ ప్రారంభించారు.

అయితే అప్పటికే అసమ్మతివాద శాసన సభ్యులంతా జనార్దనరెడ్డి నూతన నాయకుడిగా వుండాలని నిర్ణయించు కున్నారు. కొందరు అభ్యంతరం చెప్పినా రాజశేఖరరెడ్డి వారిని గద్దించి, నోరు మూయించేశాడు. జలగం వెంగళరావు, జనార్దనరెడ్డికి సహకారం అందించాడు. శివశంకర్, పి.వి. నరసింహారావుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ అందింది.

చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి ఇద్దరు మాత్రం నాయకత్వ ఎంపిక ఇక్కడ జరగడానికిలేదని, ఎఐసిసి నిర్ణయంకోరుతూ తీర్మానం చేయాలని పట్టు బట్టారు. ఈలోగా పిసిసి అధ్యక్షుడు శ్రీహనుమంతరావుకు ఉరకర పుట్టింది. ఆయన ప్రయత్నం ఆయన ప్రారంభించాడు. ఢిల్లీ నిర్ణయానికి వదలివేసే పరిస్థితి వస్తే తానే నాయకుడ్నవుతానని ఆయన ఆశపడ్డాడు. ఇంకొక ప్రక్క నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారు ఎమ్మెల్యేలకు ఫోన్లు చేయడం మొదలు పెట్టాడు. 120 మంది నాపేరు చెప్పున్నారు. నువ్వు మద్దతిస్తే 121 నాదవుతాను అని అందరికీ ఒక్కటే గ్రామ్‌ఫోన్ రికార్డు ప్లే చేశాడాయన. అయితే ఆయనగోడు ఎవరూ విన్పించుకోలేదు. ఆశాభంగంతో ఆక్రోశం వెళ్ళ గక్కుతూ పత్రికా ప్రకటన చేశాడు. కొందరు నాయకులు రాజీవ్‌గాంధీ పేరు వాడుతున్నారని; దాన్ని పట్టించుకొన్న వారు లేరు.

– కొరవన్ని పేజీలో



జనార్దనరెడ్డికి పార్టీ పట్ల గల భక్తి ప్రపత్తులకు శాశ్వత చిహ్నంగా నిల్చిపోయిన ఇందిరాభవన్


ఇందిరాభవన్ ప్రవేశోత్సవానికి విచ్చేసిన రాజీవ్‌గాంధీతో జనార్దనరెడ్డి

మిమ్మల్ని అభినందించడానికి
నాకు మాటలు రావడం లేదు

నెల్లూరు కోసలరాం



శుభాకాంక్షలు



మన నెల్లూరీయుడు, స్వచ్ఛమైన కాంగ్రెసీవాది

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు

మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన
సందర్భంలో మా శుభాకాంక్షలు
అందజేస్తున్నాము.

శ్రీ చంద్రశేఖర రియల్ ఎస్టేట్స్
యం.వి. అగ్రహారం
బ్రుంకోడ్ నెల్లూరు.
ఫోన్ : 26361



శుభాకాంక్షలు


జిల్లాలో కాంగ్రెసును
మొదటినుండి అంటిపెట్టుకుని
పార్టీ అభివృద్ధికి కృషిచేసిన
ఏకైక నాయకుడు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిత్వాన్ని
పొందినందుకు సంతోషిస్తూ,
శుభాకాంక్షలు అందజేస్తున్నాము.



మొహమ్మద్ బషీరుద్దీన్ అహ్మద్
మాజీ జిల్లాకాంగ్రెస్ ప్రెసిడెంట్
ఆపోలో టీడీ
నెల్లూరు.



శుభాభినందనలు

మూడున్నర దశాబ్దాల తర్వాత
మన నెల్లూరీయుడు, సౌమ్యుడు కార్యదీక్షాపరుడు
రాష్ట్ర నాయకుడు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

ముఖ్యమంత్రి అయిన సందర్భంలో
హృదయపూర్వకంగా సంతోషిస్తూ,
శుభాభినందనలు అందజేస్తున్నాము.

గ్రోసు గోపాలయ్య
హోలల్ మురళీకృష్ణ – మురళికృష్ణ స్వీట్ స్టాల్
నెల్లూరు.

జమీన్‌రైతు

ముళ్ళకిరీటం

అలవాటి నిష్ప్రయోజ్య పంథానుంచి తప్పించుకోవడం కోసం తాత్కాలికంగా ఏదో ఒక ఉత్సవాన్ని చేపట్టడం ఆనవాయితీ అయిపోయింది. ఈ సంవత్సరం ఆ ఉత్సవం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు, అనుచరులు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఆయన ఆయుష్షు, ఆరోగ్యం, ఐశ్వర్యం, అధికారం, పదవీ కాలం పెరగాలని ఆకాంక్షించారు. ఆయన ఆయుష్షు పెరగాలని ఆకాంక్షించడం ఆయన అభిమానులకు ఉన్న హక్కు. ఆయన ఆరోగ్యం, ఐశ్వర్యం, అధికారం, పదవీ కాలం పెరగాలని ఆకాంక్షించడం ఆయన అభిమానులకు ఉన్న హక్కు. ఆయన

శుభాకాంక్షలు



నిరంతర
నిశ్చల
విశ్వాసానికి
ప్రతీక మీరు !
పేద, అట్టడుగు
వర్గాల అభ్యున్నతికి
కృషిచేస్తారని
ఆశిస్తూ,

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గార్కి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా
పదవీ స్వీకారం చేసిన
సందర్భంగా
శుభాకాంక్షలు
అందజేస్తున్నాను.

విచ్చయ్య
వెల్లూరు.

జనార్దనరెడ్డిగారూ — అందరి కళ్లు మీపైనే అందరి ఆశలు మీపైనే ఏమిచేస్తారోమరి!

సణుగుడు
*
డోలేంద్ర

ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న తర్వాత శ్రీ జనార్దనరెడ్డిగారిని మాస్టి వాకిమ మార్పు కన్పడలేదు. 'పదవి వ్యామోహం పరిష్కర్త పదవాళ్లు కాంతిరేఖలు' మార్పుమన్నా కన్పించలేదు. వారంక్రితం విద్యామంత్రిగా వున్నప్పుడు ఆయన ముఖం ఎట్లావుండేదో, ఇప్పుడూ అట్లేవుంది. అంతరంగంలో పొంగిపొరలే ఆనందాతిశయం అణువంత కూడా బయటకు కన్పించకుండా బహు జాగ్రత్తపడి వున్నాడాయన.

కాని ఆయన గడిదాటి బయటకు వస్తే తెల్లంచుల్లా తళతళ్లాగ మెరిసిన జన సందోహపు ముఖ కవళికలలో, మాటలలో, నడకలలోమాత్రం ముఖ్యమంత్రిత్వపు మహాభాగ్యం పొందిన సంతోషవీచికలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. జనార్దనరెడ్డి ఇళ్లుమంత్రిగా వున్నప్పుడు చాలా విశాలంగా కన్పించేది. ప్రాంగణమంతా పూలతెల్లతో గోలాయమానంగా వుండేది. ఇంటి వెరడులోని లాన్‌పచ్చటి తివాచీ పరచినట్లు ముచ్చటగా వుండేది. ముఖ్యమంత్రి అయిన మరుక్షణం అదే ఇల్లు ఎంత ఇరుకన్పిస్తున్నదో చెప్పలేము. గదిలో, వాకిటిలో, ఇంటిముందు వెనుక, ఈ ప్రక్క, ఆ ప్రక్క....ఎక్కడ చూసినా జనమే. జనార్దనరెడ్డిగారితో తమ సాన్నిహిత్యం ప్రదర్శించుకునేందుకు కాలోలు అందరి వదనాలలోనూ ఆరాటమే. కాళ్ళుగాలిన పిల్లులలాగా ఆ ప్రక్కకీ, ఈ ప్రక్కకి తిరుగుతున్న జనాన్ని చూస్తుంటే ఆహా ..... ముఖ్యమంత్రిత్వంలోని మాధుర్యం అన్పించింది.

తేనెతుట్టెలోని తేనె తియ్యదనం తేనె టీగలకు దొరకనట్లే- ఈ పదవిలోని మాధుర్యం జనార్దనరెడ్డిగారు అనుభవించ గలరో లేదో. దానికోసం లొట్టలు వేస్తున్న జనం సంఖ్య మాత్రం అపరిమితంగా వుంది. "ఎప్పుడు చెరువుకు నీళ్ళు వేరిన అప్పుడు కప్పలు వచ్చిచేరు చేతు కదరా" అని సుమతి శతకకారుడు ఊరకే అనలేదు కదా!

కోట్లకు పడగలెత్తిన వారి నుంచి, కుగ్రామాల సర్పంచ్‌ల వరకు ప్రతి ఒక్కరికోనూ ఏదో ఆశ, ఏదో కోరిక, ఏదో అడగాలనే తపన, ఏదో నుంచి జం పించుకోవాలనే ఆరాటం. ఒక్కవ్యక్తి ఆయనెంత సమర్థుడైనా ఇందరికోరి కలుతీర్చగలడని, ఇందరి ఆశలు నెరవేర్చగలడని నేననుకోలేను. ముఖ్యమంత్రి పదవి అదులు, అల్లాఉద్దీన్ అద్భుత దీపంవంటిదే రైనా చేతికి దొరికితే తప్ప జనార్దన రెడ్డిగారికి వీరందరినీ తృప్తి పరచడం సాధ్యంకాదు.

అడిగిన పనిచేయకుంటే అలక, అసంతృప్తి వెంటనే పుట్టుకొస్తాయి. అడిగిన వారందరి పనులూ చేసిపెట్టాలంటే పుణ్య కాలం దానికి సరిపోతుంది. కోరికలనేవి ఊటబావులలాంటివి. తీర్చే కొద్దీ కొత్తవి పుట్టుకొస్తూనేవుంటాయి. వంద పనులు చేసినా అభిమానం పెరగదు. ఒక్కటి తిరస్కరిస్తే ఆగ్రహం పెలుబుకుతుంది. అనుచరులు దండిగావున్న జనార్దనరెడ్డి గారికి ఇది విచిత్ర పరిస్థితే.

గతంలో ముఖ్యమంత్రులెవరూ అధికారం చలాయించని రెవిన్యూ మంత్రిత్వపు రోజులలోనూ జనార్దనరెడ్డిగారికీది అను భవమే, ఆ పదేళ్ళ కాలంలో ఆయన అధి కారాన్ని అడ్డంపెట్టుకొని అదాయం పొందిన వారి సంఖ్య అనంతం. సాధ్యవ లేని ఫైల్ దగ్గర కూర్చుంటే కోరి వచ్చిన వారిపట్లను పరుగెత్తించడానికే సరిపోయేది ఆయన దక్షత అంతా. వ్యక్తులను తృప్తిపరచే ప్రయత్నంలో ఆయన సంస్థల అభివృద్ధికి చాలినంత సమయం వెచ్చించలేక పోయాడు. జిల్లా అభివృద్ధికి చేయగల్గినంత, చేయదగినంత కృషి చేయలేక పోయాడు.

ముఖ్యమంత్రి కాగానే జనార్దనరెడ్డిగారి ఇంటిముంగిట గుమికూడిన జనసందోహాన్ని చూస్తుంటే మళ్ళీ అదేపరిస్థితి పునరావృత మౌతుందా అన్న భయంకల్గుతున్నది. ఆనాడు రెవిన్యూ మంత్రిత్వం పోగానే అదృశ్యమై పోయిన వ్యక్తులు కూడా తిరిగి ఆ ప్రాంగణంలో ప్రత్యక్షం కావడమే కాకుండా, ఆయనచుట్టూ పరిభ్రమించడం చూస్తుంటే జనార్దనరెడ్డిగారు మళ్ళీ ఎటువంటి విషవలయంలో చిక్కుక పోతాడోనన్న ఆందోళన కల్గుతున్నది. ఉన్న పాపాలన్నింటినీ ఆక్రమించిన పంపన్నులను చూస్తుంటే ఈ పదేళ్ళు అండగా నిలబడిన సామాన్యులకు ఆయన దూరమై పోతా డేమోనన్న కలవరం కల్గుతున్నది. మూడు మైళ్ళుదూరం బారులు తీరిన కార్లను చూస్తుంటే కాలినడకన వచ్చే మనలోటి పన్నగాళ్ళగతి ఏమికానున్నదో నన్న ఆరాంతి రేకెత్తుతున్నది.

వ్యక్తిగా జనార్దన రెడ్డిగారికి 1982 నాటికి నేటికి ఎంతో పరిణతి కల్గింది. తెలుగు దేశం పాలనానుభవాలేకాక, పార్టీ లోనూ ఎదురైన పరాజయాలు, పరాభవాలతో ఆయన రాజకీయ జీవితం రాటుదేలి పోయింది. కారుచీకట్లు క్రమ్మిన రోజాలలోనూ పట్టువదలని సంకల్పంతో పనిచేయబట్టే ఆయన జీవితంలోకి పదవీకాంతుల మిలమిలలు ప్రవేశించాయి. ఈ ఉన్నత పదారోహణకు నిచ్చెనగా ఉపయోగపడింది. నెల్లూరుజిల్లా, నెల్లూరు ప్రజానీకం ఈరోజు జిల్లా యావత్తు జనార్దనరెడ్డిగారి వైపు ఆశగా చూస్తున్నది; నెల్లూరువాడు ముఖ్యమంత్రి అయినాడన్న ఆనందం అనుభవించడంతో పాటు, జిల్లాకు ఆయనేదో చేస్తాడన్న ఆకాంక్షతో ఎదురుచూస్తున్నది. ఈ ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం జనార్దనరెడ్డి బాధ్యత. చుట్టూచేరిన వ్యక్తులను సంతృప్తి పర్చడంకంటే, చుట్టు ప్రక్కల ఎక్కడా కన్పించని సామాన్య జనం సంక్షేమం మాడడం ఆయన ప్రథమ కర్తవ్యం.

మెడికల్ కాలేజి, రైల్వేరోడ్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎయిర్‌పోర్టు, కృష్ణపట్నం రేవు, కృష్ణపట్నం థర్మల్ స్టేషన్, తెలుగుగంగ ప్రాజెక్టు, పెన్న ఆయకట్టు అభివృద్ధివంటి కోరికలు నెల్లూరు జిల్లా ప్రజానీకానికి ఎన్నెళ్ళు గడచినా గగనకుసుమాలు మాదిరే మిగిలి పోతు న్నాయి. ముఖ్యమంత్రిగా పీటివి నిజాలు చేసే మహదవకాశం జనార్దన రెడ్డికేవాడు లభించింది. రాష్ట్రాధినేతగా తనకు క్రమ్మిన సమస్యల వలయంనుంచి బయటకు తొంగి చూసేందుకు దొరికే స్వల్ప సమయాన్ని ఆయనీ కార్యక్రమాల సాధనకు ఉపయోగ పెట్టగల్గితే నెల్లూరు జిల్లా ప్రజానీకం ఆయన్ను ఆకాశానికెత్తి కీర్తిస్తుంది.

వంద మంది వ్యక్తులను ఉన్నతికి తెచ్చేందుకు అధికారాన్ని వాడేకంటే, ఒక్క సంస్థ ఆవిర్భావానికి యత్నించడం రాజకీయ వాది భవిష్యత్తుకు లాభదాయకం. ఈ సూక్ష్మం గ్రహించాలని జనార్దనరెడ్డి గారికి నా మనవి. ఇంకొక ప్రక్క జనమందరి కళ్ళు జనార్దన రెడ్డిపైనే వున్నాయి. వ్యక్తిగా ఆయన ప్రవర్తనను, నడవడికను నిశితంగా పరిశీలిస్తున్నారు జనం. గడిదాటి బయటకు వచ్చినప్పుడు వెయ్యికళ్ళు తనను పరీక్షిస్తున్నాయన్న వాస్తవాన్ని మనసులో వుంచుకొని నడవడం జనార్దన రెడ్డి కీర్తి ప్రతిష్ఠల పెంపుకు అవసరం.

★

'నెటెల్కోస్ ఆనెక్స్' ద్వారా
మీ హోదాకి
తగిన గుర్తింపు!




ప్రత్యేకతలు :

- ★ మీకు కావలసిన వ్యక్తి నెంబరుతో పని లేకుండానే పేరుతో డయిల్ చేయవచ్చును.
- ★ 200 పేర్ల నెంబర్లతో సహా రికార్డ్ చేసుకొనే సదుపాయము 1 సంవత్సరము గ్యారెంటీ.
- ★ టెలికామ్స్ వారిచే ఆమోదించబడినది.
- ★ మీకు కావలసిన నెంబర్ కలిసే వరకు ఆటో రీడైయల్ సిస్టమ్ పని చేస్తుంది.
- ★ స్పీకర్ ఫోన్ మరియు హాండ్స్ ఫ్రీ డైలింగ్.
- ★ రెండు సి & టి లైన్స్ ఒకేసారి ఉపయోగించే సదుపాయం.
- ★ మీరు సెల్లాడే కాల్స్‌కు పట్టే సమయాన్ని తెలియజేస్తుంది.
- ★ టి.ఆర్.సి - టి.ఇ.సి వారిచే గుర్తించబడింది.
- ★ 3 ఎమర్జెన్సీ నెంబర్ కీస్.
- ★ వాల్యూమ్ కంట్రోల్ ద్వారా చక్కగా వినవచ్చు.
- ★ బిల్స్ సుంకము లేదు.
- ★ మీ అడ్రస్‌కు స్వయంగా అందజేయబడును.
- ★ మీకు కావలసిన వ్యక్తి నెంబరుతో పని లేకుండానే పేరుతో డయిల్ చేయవచ్చును.

ఆంధ్రప్రదేశ్ పంపిణీదారులు:-
ఆర్టెల్ టెలిమాటిక్స్ ప్రై.లి.
211 B సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్. ఫోన్. 264910. నెల్లూరు. ఫోన్-25025 & 25125

BARAT/ARTEL

ఏడుకోట్ల జనావళికి ఏలికైన జనార్దనా
ఆజనం గుండెల్లో గూడు కట్టుకొనే దారి చూడవా!



ఏడుకోట్ల అఖిలాంధ్ర జనావనికి
ఏకైక పాలకుడుగా ఎన్నికైన

శ్రీనేదురుమల్లి జనార్దనరెడ్డి

ఏడేడు కాలాలపాటు ఆంధ్రావనిలో
ఎదురన్నదే లేని నాయకుడిగా
పైపైకి ఎదిగిపోవాలని .....
జనంగుండెల్లో గూడుకట్టుకొని
వెయ్యేళ్ల పాటు నిల్చిపోవాలని .....

నాఆశ .....
నాఆకాంక్ష ....
నాఅభిలాష ...

– సామంతు గోపాలరెడ్డి

శీనయ్యే స్నేహం కలుపుతున్నప్పుడు చిల్లర నాయకులది లెక్కేముంది?

జిల్లా రాజకీయ చదరంగంలో పావులన్నీ కలగాపులగమై పోయాయి. ఆటేకాదు, ఆటగాళ్ళుకూడా మారిపోతున్నారు. గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్‌ను తీసుకొచ్చి కూర్చోబెట్టినా ఏపావుకు ఏస్థానమివ్వాలో తేల్చిచెప్పగలడని అనుకోలేము.

నల్లని నమ్మిన జిల్లా నల్లపావులు, తెల్లపావులు రెండూ ఒకేవైపు చేరుతామని

జిల్లా రాజకీయ చదరంగంలోపావులన్నీ ఒక ప్రక్కే చేరిపోతున్నాయి!

హఠంచేయడమే. అవటు, ఇవటు వుంటే ఎవరైనా ఆట ఆడగలరు; రెండూ ఒకే గడిలో కూర్చుంటామని మారాంచేస్తే విశ్వనాథ్ ఆనంద్ అయినా, కార్పోవ్ అయినా ఏమిచేయగలరు చెప్పండి?

పక్షంరోజుల క్రితం జనార్దనరెడ్డి నెల్లూరుకువస్తే, మొక్కుబడి పోజరు చేసుకోవడానికి కూడా కొందరు ఎమ్మెల్యేలు తీరుబడి చేసుకోలేకపోయారు. ఇప్పుడు వారంతటివారుగా వచ్చి ఇంటిముందు పడిగాపులు పడుతున్నారు. కలవడానికి, మాట్లాడడానికి జనార్దనరెడ్డికి తీరిక దొరకడంలేదు.

ఒక్క ఎమ్మెల్యేలే కాదు, అందరి పరిస్థితి అట్లేవుంది. కాంగ్రెస్ వారన్న ప్రతివారూ ముఖ్యమంత్రి కరుణాకటాక్ష వీక్షణాల కోసం తాపత్రయ పడిపోతున్నారు; ముఖమైనా చూపించి రావాలని రైలెక్కి, పరుగులు పెడుతున్నారు.

ముఖ్యమంత్రి పదవంటే అలాంటిలాంటిది కాదు కదా. అందులోనూ ఈ జిల్లా నాయకుడే ఆ పదవి స్వీకరించినప్పుడు, ముందు జాగ్రత్త పడకుంటే వీపులు పగిలిపోతాయని అందరి భయమూ; ముఖ్యమంత్రి నల్లనిమావు పంటికి తగిలితే పడలెల్లా పులకించి పోతుందన్నది అందరి తాపత్రయం!

సెక్రెటరీ నల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి మాత్యవర్యులే "మనిద్దరం బాల్యస్నేహితులం కదా జనార్దనయ్యా" అని మాట కలిపేస్తున్నప్పుడు, ఇక చిల్లరమల్లర నాయకులది ఒక లెక్కా, పక్కా? శీనయ్య మాట మంచి తనం మంత్రి పదవి తేజస్సు ఉన్నంతవరకు మాత్రమేనన్న సంగతి అందరికీ తెలిసిందే.

జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శ్రీనివాసులురెడ్డిగారు ఆయనకు తన సహకారం వాగ్దానంచేశారు. వచ్చి కలిసేందుకు సాహసించలేదుకాని, గ్రాంబెల్ పున్యమా అని ముఖం చూపించకుండానే మాట తేరవేసే అదృష్టం, అవకాశం కలిసివచ్చాయాయనకు. ముఖ్య మంత్రి పదవిలోని మహత్తును బాగా తెలిసినవాడుకదా సందిలాగం పదిలాడు. అంతకు గంటకు క్రితంవరకు జనార్దనరెడ్డి శిబిరంవైపు ప్రవాహంవలె తరలిపోతున్న శాసనసభ్యులను నిలవరించడానికి రెండు చేతులూ చాచి చేసిన ప్రయత్నంతో సహా పాత చరిత్రనంతా మర్చిపోయి ఈ ఇద్దరు మిత్రులు కొత్త చరిత్రకు నాంది పల్కడం ఎంతవరకు సార్థకమో మాకు తెలియదు.

పి ఎల్ పి ఎన్నిక జరిగే క్షణం వరకు తన మద్దతు ప్రకటించడానికి నోరు విప్పితే ముత్యాలు రాలిపోతాయేమో నన్నట్లు బిగదీసుకొని కూర్చుని వుండిన ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ సుందర రామరెడ్డి పరిస్థితి కూడా అయోమయమే. ముఖ్యమంత్రి ఇంటికి దారులు మూసుకోక పోయినా, ఆ ప్రాంగణంలో ఆప్యాయత, ఆదరణ కరవై పోయాయామనకు. అయినా ఆశావాది అరటపడు తున్నాడు. స్టేట్ లివ్వేస్టాక్ అండ్ ఫీడ్ అన్నట్లు కార్పొరేషన్ చైర్మన్ గిరి

- కొరవ 24 పేజీలో



రాజ్యసభ సభ్యుడుగా జిల్లాలో జరిపిన పాదయాత్రలో ఒక ముదుసలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న జనార్దనరెడ్డి. ఆయన రాజకీయ జీవితంలో పేదల పట్ల ప్రేమ ప్రదర్శించిన సన్నివేశాలు ఇటువంటి ఎన్నో!








మా ప్రియతమ నాయకుడు, సింహపురి ముద్దుబిడ్డ, మాలశాజ్యోతి

గా॥ శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు

రాష్ట్రముఖ్యమంత్రి అయిన సందర్భంలో మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

చేవూరు దేవకుమార్‌రెడ్డి
కార్యదర్శి
రాష్ట్రయూత్ కాంగ్రెస్ (ఐ)
నెల్లూరు.

పి.సునీల్ కుమార్
పొగతోట
నెల్లూరు.



ఈ శుభవేళ.....

అందుకో నా హృదయాంజలి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివై
ఆరుకోట్ల ఆంధ్రుల ఆశాదీపివై
సమైక్యరాగం పల్కించే ప్రగతివీణవై
ప్రజాసేవకు పరిపూర్ణంగా అంకితమై
రాబోయే తరాలకు మార్గదర్శివై
చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోవాలి
నీ ఖ్యాతి ఆదర్శమై అఖండమై వర్ధిల్లాలి.

నాయుడు దశరధ రామిరెడ్డి
నెల్లూరు.



మీపాలనలో....

వలువలు లేని జీవితాలకు
విలువలు పెరగాలి.


పలురకాల దోపిడీల నుంచి
ప్రజలు రక్షింపబడాలి.

పిడికిట్లో ప్రాణాలు పెట్టుకొని బ్రతికే
దౌర్భాగ్యపు పరిస్థితులు తొలగాలి.

జాతికి పిడికెడు అన్నంపెట్టే రైతన్నకు
పంచ భక్ష్య పరమాన్నాలు దొరకాలి.

పదిమంది మిమ్మల్ని మెచ్చాలి!
పదుగురి మేలే మీ ఆశయం కావాలి!!

రాష్ట్రముఖ్యమంత్రి
శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి
హార్దయపూర్వక
శుభాకాంక్షలు



జె.కె.రెడ్డి ఎం.ఎల్.ఎ

నెల్లూరు.

శుభాకాంక్షలు



మా ప్రియతమ నాయకుడు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి
అయిన సందర్భంలో వారికి మా
హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాము

చింతలపల్లి బాలకృష్ణారెడ్డి
పెనుబర్తి

భగవంతుడి సేవకు భక్తుడే సేవకుడైనాడు

శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా పదవీ ప్రమాణం చేశారు. ఈ వారంలో నెల్లూరుజిల్లా వాసులకు సంతోషం కల్గించే రెండవ శుభవార్త ఇది. జనార్దనరెడ్డి గారు ముఖ్యమంత్రి అయినందుకు జిల్లా అంతా సంబరపడినట్లే, టి.సుబ్బరామరెడ్డికి అంతస్తుకు, వ్యక్తిత్వానికి తగిన పదవి

టి.టి.డి. అధ్యక్షుడిగా టి. సుబ్బరామరెడ్డి

లభించినందుకు ఆయన స్నేహ కోటి సంతసిస్తున్నది. సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామి కూడా, తన అలనా పాలనా చూసే బాధ్యత ఒక నిజమైన భక్తుడికి లభించినందుకు ఆనందపడి వుంటాడు. చెన్నారెడ్డిగారు పోతూపోతూ చేసిపోయిన ఒకే ఒక మంచిపని ఇది.

సుబ్బరామరెడ్డిగారి పదవీ స్వీకారోత్సవం అచ్చం శంకరాచార్యుల వారి సన్యాస స్వీకారం మాదిరి జరిగింది. పొద్దున్నే లేచి తిరుపతినుంచి తిరుమల వరకు నడచి వెళ్ళాడు; అక్కడ నున్నగా గుండు గీయించుకొని, పుష్కరిణిలో పుణ్యస్నానం చేసి, ఆలయ మత్తగజం తొండం తలపైవుంచుకొని, మెడనిండా రుద్రాక్షమాలలు ధరించి, చొక్కా విసర్జించి, పట్టుపంచ కట్టి, స్వామిదర్శనం చేసుకొని, పూజారుల ఆశీస్సులు అందుకొని, ఏకంగా బంగారు వాకిలి గడపపై కూర్చుని ప్రమాణ స్వీకారం చేశారాయన.



ప్రమాణస్వీకారోత్సవంలో స్వామిజీ వేషంలో వున్న సుబ్బరామరెడ్డి

కేవలం కాగితంపైవున్న ప్రమాణం చదవడంకాదు-భగవంతుడి సన్నిధిలో ఏకాగ్రత గంట సేపు ధ్యానం చేశాడు కూడా! ఆ సన్నివేశం ఫోటోలో చూస్తుంటేనే ముచ్చటేస్తున్నది. తెల్లటి శరీరఛాయ, నున్నటి గుండు, మెడలో రుద్రాక్షలతో ఆయన అమెరికా నుంచి అప్పుడేదిగిన హరేరామ హరేకృష్ణ స్వామీజీవలె వున్నారు. పిల్ల శంకరాచార్యులతో పోలిక తెచ్చినా తప్పు లేదన్పిస్తుంది.

టి.సుబ్బరామరెడ్డి నేతృత్వం టిటిడి సంస్థలకులేనప్పుడు తనకు తాను ఇమ్ముకున్నవారమనుకోవద్దు. తిరుమల దేవస్థానం ప్రత్యేకతల కోక్కంపట్ల, పాలకుల అసమర్థత, అవినీతుల వల్ల దైవత్వానికి దూరమైపోతూంది. దేవాలయానికి వచ్చే ఆదాయానికి తగినట్లు భక్తులకు సౌకర్యాలు సమకూరడంలేదు. పలు అనుబంధ సంస్థలు పాడు పడిపోయి వున్నాయి. నిధుల దుర్వినియోగం అపారం. ఈ పరిస్థితులలో సుబ్బరామరెడ్డి వంటి భక్తుడు పాలకుడు కావడంకంటే టి.టి.డి. సంస్థలకు జరిగేమేలు మరొకటి వుండదు.

సుబ్బరామరెడ్డికి తరగని సంపద వుంది.

– కొరవ 11 పేజీలో

ఈసీ కలర్ టీవి

ఉత్పత్తుల ప్రత్యేక విక్రయం
చీరాల కాలం బుక్కపట్నం గమనిక



అధీకృత సేల్స్ & సర్వీస్ డీలర్
గాయత్రీ ఎలక్ట్రానిక్స్
(FULLY EQUIPPED SERVICE CENTRE).,
16/1089, ట్రంక్‌రోడ్, ఫోన్: 6275
(ఆంధ్రాయక్ బ్యాంక్ ఎదురుగా) నెల్లూరు.
NANDA ADS

ప్రభుత్వ ఉద్యోగులకు సులభ యిదా పద్ధతిపై లభించును.



శుభాభినందనలు

కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సేధ్యేయంగా, నాయకులకు విధేయుడై, పదవిలో
వున్నా లేకున్నా ప్రజాసేవకు అంకితమైన కార్యదీక్షాపరుడు,
రాష్ట్ర నాయకుడు

శ్రీ నేదురు మల్లి జనార్దన రెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన
శుభసందర్భమున,
కోవూరు కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్
మరియు పాలక వర్గము శుభాభినందనలు తెల్పుతూ,
రాష్ట్రము మీ నాయకత్వములో అన్ని విధాలా
అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము.

సామంతు సుబ్బారెడ్డి
ఛైర్మన్
కోవూరు సహకార పంచదార
కర్మాగారము – నెల్లూరు.



పేదవారి పెన్నిధిగా పేరు గాంచాలి–
చరిత్రలో చెరగిపోని కీర్తి సాధించాలి!



సమస్యల కొండల్ని పిండిచేసి
సంకటముల ఎడారులలో
చైతన్య వాహినులు ప్రవహింపజేసి
మోడు వారిన వనాలలో
ఆశల గులాబీలు పూయించి
ప్రజాకోటి జీవన క్షేత్రాలలో
ఆనందపు పంటలు పండించి
పేదవారి పెన్నిధిగా పేరు గాంచి–
చరిత్రలో చెరగిపోని
ప్రజానాయకుడవు కావాలినీవు!!!



బెజవాడ రామచంద్రారెడ్డి
అధ్యక్షుడు, మండల ప్రజాపరిషత్
ఇందుకూరుపేట.

సేవాజీవితం నుండి రాజకీయ రంగానికి...

ముఖ్యమంత్రి అయిన శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి రాజకీయ కుటుంబంలో పుట్టిన వాడు కాదు; రాజకీయాలలో ప్రవేశించ దలచుకున్న వాడూ కాదు; బి.ఇడి. చదివి ఉపాధ్యాయవృత్తిని చేపట్టదలచుకున్నాడు; అందులో చేరాడు కూడా. కాని రాత భిన్నంగా వుంటే, కాలం వేరుగా నిర్దేశిస్తుంటే ఆయన "ప్రజాసేవకుడు" అనే బిరుదులు పుట్టకతో జననాయకుడుగా ఎల్లా ఇమడ గలుగుతాడు? అందువల్లనే ఆయన ఒకటనుకుంటే, అది మరొక విధంగా జరి గింది. పెద్ద పెద్ద పదవులు అలరిస్తే రాజకీయ నాయకుల తదితరుల జీవితాలు ఈ విధంగానే మలుపు తిరుగు తుంటాయి.

1970 లో ఓటమితో ప్రారంభమైన జనార్దనరెడ్డి రాజకీయ జీవితం 1990 కి వున్నత శిఖరానికి చేరుకొంది!

పోయాడు. వాకాడు సేవా సంస్థల జనకుడు శ్రీ నేదురుమల్లి బాల కృష్ణారెడ్డిగారు సంస్థల స్థాపించి స్థిరీకరణ వరకు పడిన బాధలు, ఎదుర్కొన్న కష్టాలు, పొందిన అవమానాలు అన్నీ ఇన్నీ కావు. దూరదృష్టిగల వాడు కాబట్టే తన సంస్థల నిర్వహణకు సమర్థుడని భావించి జనార్దనరెడ్డిని వరించింది. సంస్థల బాధ్యతను ఆయనకు అప్పగించాడు. బాలకృష్ణారెడ్డిగారు వాకాడు సంస్థలకు ఒక రూపం ఏర్పర్చాడు. సేవా కేంద్రంగా పేరుతెచ్చాడు. ఆయన హయాంలో అక్కడ వుండేది ఒక ప్రాథమిక పాఠశాల, ఒక హైస్కూలు, హాస్టలు మాత్రమే. జనార్దనరెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాతనే ఆ సంస్థలు మూడుపువ్వులు



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేదురుమల్లి జనార్దనరెడ్డి - గవర్నర్ కృష్ణకాంత్


ముఖ్యమంత్రి సింహాసనాన్ని అలంకరించ వలసిన దశవున్న జనార్దనరెడ్డి, నేను వాకాడు సెకండరీ గ్రేడు ట్రెయినింగు స్కూలు హెడ్మాస్టరు కుర్చీలో కూర్చుంటా నంటే కాలం ఎల్లా సమ్మతిస్తుంది?

జనార్దనరెడ్డికి రాజకీయ పునాది లేదు గాని, సేవాసంప్రదాయం పుష్కలంగా వుంది. ఆయన ట్రెయినింగుస్కూలు హెడ్మాస్టరుగా ఎంతో కాలంలేదు. వాకాడు సేవాసంస్థల సారథ్యాన్ని చేపట్టి అందులో నిమగ్నమై ఆరుకాయలుగా విస్తరిల్లడమే కాకుండా దేశ పటంలో వాకాడుకు ఒక గుర్తింపు కలిగింది. వాకాడులో అదనంగా బాలికల హైస్కూలు, ఒక సాంకేతిక శిక్షణ సంస్థ, ఒక సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ స్కూలు వంటి సంస్థలు ఎన్నో వెలిసాయి. హాస్టళ్ళు కూడా విశాలమయ్యాయి. హాస్టళ్ళలోని విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య వేలకు పెరిగింది. పలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుటకు ఒక చిన్న ఆడిటోరియం, ఒక గెస్టుహౌస్, సిబ్బంది గృహ వసతి బాలికల హైస్కూలుకు భవనం తదితర వసతులతో 'బాలకృష్ణ సేవా క్షేత్రం' గా రూపొంది రాష్ట్రంలోని ముఖ్యమైన ఒక యాత్రా కేంద్రం తయారైంది. వాకాడు సంస్థలను సందర్శించని మంత్రులు, ముఖ్యమంత్రులు గవర్నర్లు లేరేలేరు. అక్కడ అనాథబాల బాలికలకు అంకిత భావంతో జరుగుతున్న సేవాశక్తులను, విద్యాబుద్ధులను ప్రశంసించని వారులేరు.

జనార్దనరెడ్డి నేతృత్వంలో వాకాడుకు నాలుగైదు మైళ్ళ దూరంలో మరో ఉన్నత విద్యాకేంద్రం నెలకొన్నది; అదే విద్యానగర్. సైన్సు ఆర్ట్సు కళాశాలతో ప్రారంభమై ఆ కేంద్రం శాఖోపశాఖలుగా విస్తరించింది. ఓరియంటల్ కాలేజి, బి.ఇడి. కాలేజి, ఒక ఇంగ్లీషు మీడియం స్కూలు, చివరగా ఇంజనీరింగ్ కాలేజి. మెడికల్ కాలేజినికూడా నెలకొల్పాలనే సంకల్పం వుండింది. ప్రయత్నమూ జరిగింది. కానీ ఎందువల్లనో అది నెరవేర లేదు. బహుశా జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయినాడు కాబట్టి దానికి మోక్షం కలుగ వచ్చునేమో! ఈ సంస్థలన్నింటికీ బాలకృష్ణారెడ్డిగారి పేరే పెట్టబడింది. అజ్ఞాతంగా కృషి, సేవంతా జనార్దనరెడ్డిదే. చెట్లు పుట్టలతో నిల్చడవిగా వుండిన ఆ ప్రదేశం ఈనాడు విద్యాకేంద్రంగా ఒక చిన్న నవీన నగరంగా చదువుల సువాసనలు వెదజల్లుతూ నేత్రపర్వం

- కొరవ 18 పేజీలో

HEARTY CONGRATULATIONS



The Great Leader

Sri. Nedurumalli Janardana Reddy garu

On his Swearing in
as
Chief Minister
of
Andhra Pradesh

Raman's Jobbing Centre
(Side of Vennela Restaurant)
Trunk Road, Nellore - 1.
(JOBBERS IN ELECTRONIC TYPING, XEROX-
STD/ISD, FAX, DTP WILL BE INSTALLED SHORTLY)

Savitha Emporium
Yamuna Buildings,
Trunk Road, Nellore - 1.
(STATIONERS & BOOK SELLERS)



జమీన్‌రైతు శీర్షికల్లో
జనార్దనుడే?
జనార్దనరెడ్డి రాజకీయ జీవితం
జనార్దనరెడ్డి ప్రయత్నం విఫలమే!
10-10-1980
1-12-1989
17-3-1978
మంత్రిపదవి జనార్దనరెడ్డికే!
మార్పు పార్టీకే ముప్పు!
7-7-72
రాజీవ్‌గాంధీ తప్పటడుగు వేయకూడదు
28-4-1980
1-11-1988
ఇంతలో ఎంతమార్పు!
21-8-72
17-10-1980
జనార్దన మినహాయింపబడినట్లే!
ఇది మంత్రివర్గం కాదు- మంత్రుల మంద!
5-12-1980
నేదురుమల్లి జనార్దనరెడ్డి
24-9-1982
ఓటు ఎవరికి? ఎందుకు?
12-2-1982
కాబోయే ముఖ్యమంత్రి ఎవరు?



CROWN-TV
With Technical assistance
from NEC Japan
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్ 5428

శుభాభినందనలు

సుస్థిర భావాలు, నిశ్చిత రాజకీయ పాటవము కలిగి, అభ్యుదయ పథాన పయనించే మహామనిషి, పద్మనాభరెడ్డికి ప్రియతమ సోదరుడు



గౌ॥శ్రీ ఎన్. జనార్దనరెడ్డిగారు
మనరాష్ట్ర ముఖ్యమంత్రి అయినందులకు
శుభాభినందనలు
వాస్తురామచంద్ర
రాంజీకన్‌స్ట్రక్షన్స్
సాధూరామ్‌జీ గృహమ్, రాంజీనగర్
నెల్లూరు –3 ఫోన్ : 28818

Congratulation to



Sri N.Janardana Reddy
on the eve of swearing in
as Hon'ble Chief Minister
of Andhra Pradesh and wish him all success

Modem kota Reddy
Indian oil Dealer
Padugupadu
Nellore Dist 524137

నెల్లూరు రచ్చబల్ల
విమర్శకుడు

జనార్దనరెడ్డి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దనరెడ్డి ఇప్పట్లో నెల్లూరుకు రావడం కుదిరేట్లు లేదు. బహుశ జనవరి 20వ తేది కుమారుడి పెండ్లి రిసెప్షన్ కోసం నెల్లూరు రావచ్చు.

టీచర్ల పోస్ట్‌ల వేలం

నెల్లూరు మునిసిపాలిటీలో జరుగనున్న టీచర్ల నియామకంలో పెద్ద గోల్మాల్ జరుగనున్నదని, వేలం పాటలో ఒక్క పోస్టుకు 40 వేలు రేటు పలుకుతున్నదని ఆలజడిగా ఉంది. ఈ దోపిడీ మానకుంటే - రాజకీయసన్యాసం తప్పదు. జాగ్రత్త.

డి.ఎస్.పి.బదిలీ

నెల్లూరు డి.ఎస్.పి. ఆదెన్నను గుంతకల్లుకు బదిలీ చేశారు. తిరుపతి నుంచి శ్రీ బాలకృష్ణను ఇక్కడకు నియమించారు.

విజయ్‌కుమార్ రెడ్డి వెలుగు......చీకటి

పదవీభోగ పరిత్యమానమైన పదేళ్ళనుంచి పలిత కేశాలు పెరిగిపోయినా పడుచు కాంగ్రెస్ రాజకీయాంలో క్రిందా మీదా పడుతున్న కోటంరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి శనివారంలో రాజకీయ వెలుగును చీకటిని ఒకేసారి అనుభవించాడు. పదమూడు నెలల పాటు తనకు పాదసేవ చేసినందుకు పారితోషికంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి దిగిపోయే క్షణంలో విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రాంతీయ ఆర్.టి.సి. ఛైర్మన్‌గా నియమించి వెళ్ళాడు. ఆ ఉత్తర్వు ఆయన చేతికి 19 వ తేదీ కానీ అందలేదు. 20 వ తేదీ ఉదయం నెల్లూరుకు వచ్చి విద్యార్థులతో బ్రహ్మరథం పట్టించుకొని పదవి స్వీకరించాడు. ఆ ప్రక్క రోజే హైద్రాబాద్ నుండి వర్తమానం వచ్చింది దిగి పొమ్మని! గుట్టుగా రాజీనామా చేసేశాడు. ఒక్క రోజు అయితేనేమి ఆ హంగామా, ఆ ఏర్పాట్లు, ఆ దడబడలు, ఆ పత్రికా ప్రకటనలు, దబాయింపులతో అదర గొట్టేశాడు. ఆర్డరు కాగితం చేతికొచ్చేసరికే జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం జరిగి పోయింది. ఆ క్షణంలోనే విజయ్‌కుమార్‌రెడ్డికి తన పదవి నిలవదన్న సంగతి తెలిసేవుండాలి. తాను కొనసాగుతానన్న ఆశ కూడా అతనిలో ఉండి ఉండదు.

వెంకటరమణ 70

ఎయిర్ కండిషన్డ్ డీలక్స్ థియేటర్
నెల్లూరులో తప్పక చూడండి.

ప్రేమపావురాలు

వంట గ్యాస్ ఇక్కట్లు

నెల్లూరు టౌన్‌లో గ్యాస్ దొరకడం బ్రహ్మ ప్రళయమై పోయింది. రెడ్డి అండ్ రెడ్డి కంపెని 45 రోజులకుగాని సిలిండర్ ఇవ్వడం లేదు. డి.కె.ఏజన్సీస్‌లో 35 రోజులకు ఇస్తున్నారట. కంపెనీ నుండి సరఫరా లేకపోవడమే ఈ ఆలస్యానికి కారణం అని పౌరులు తమ పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని రెడ్డి అండ్ రెడ్డి యజమాని శ్రీ రవి కోరుతున్నారు.

WANTED
Accountant with
Bio-data to
Advt. Box No. 430
Zamin Ryot
Nellore-524 001.



శుభాకాంక్షలు
ఎంతోకాలానికి మన నెల్లూరీయుడు,
కార్యదక్షుడు

నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు

ముఖ్యమంత్రైన సందర్భంలో
మా శుభాకాంక్షలు
పిచ్చెశ్వరమణయ్య & బ్రదర్స్
టాకీస్ ఓనర్ – గూడూరు.

● సంస్మరణ ●
మా తండ్రి
పెనుబోలు రామరెడ్డిగారు
వాషిర్స
పరమపదించి 24.12.90 తేదికి
ఆరు సంవత్సరాలు పూర్తి
అయినది. వారి ఆరవ వర్ధంతి
సందర్భంలో శ్రద్ధాంజలి
ఘటిస్తున్నాము.
కుమార్తె, అల్లుడు-



పందిళ్ళపల్లి అరుణమ్మ.
పట్టాభిరామరెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

●● శ్రద్ధాంజలి

మా అభివృద్ధి కోసం అహరంహం శ్రమించిన
మా తండ్రి
మర్రెడ్డి భుజగభూషణంగారు
11.12.90 తేది స్వర్గస్థులైనారు.
వారి ఆత్మకు చిరశాంతిని ప్రసాదించమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.
ఉత్తర క్రియలు
27.12.90 తేది గురువారం నెల్లూరు నవాబు పేటలో
మా స్వగృహమున జరుగును.



మర్రెడ్డి మహేశ్వరబాబు
కుటుంబసభ్యులు



దీక్ష, దక్షత, ఏకాగ్రత, సహనం,
ఓర్పు మూర్తీభవించిన
మా నాయకుడు
శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించిన
శుభ సందర్భంలో

మా శుభాకాంక్షలు



పి.జయప్రసాద్‌రావు B.A
బి.పి.లాడ్జి
ఎలియం స్కూల్ ప్రక్కన
నెల్లూరు
మరియు
షేక్ హుమయూన్
గుమ్మడి శ్యామసుందరరావు B.A Hons B.ED

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడ్ని నేటి
రాజీవ్‌గాంధీ గుర్తించి నందుకు, రాజీవ్ గాంధీగారికి
కృతజ్ఞతాభి నందనాలు



పదవి వున్నా లేకున్నా నిబ్బరంగా
వ్యవహరించి నేడు ముఖ్యమంత్రి
గా పదవి నలంకరించి, సింహపురి
కే వన్నె తెచ్చిన
గౌరవనీయులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గార్కి

హృదయపూర్వక
అభినందన సుమాలు



వేణుంబాక శేషాద్రిరెడ్డి
సర్పంచ్
రాళ్ళపూడి
నెల్లూరు జిల్లా.



అభినందనలు
శుభాకాంక్షలు



చిన్న ఉపాధ్యాయ పదవి నుంచి స్వయం కృషితో కార్యదీక్ష, పట్టుదల
సంస్థాపరమైన నిలకడ, ఆశించిన వారికి శక్తి మించి సహాయపడ్డూ, ప్రజాసేవే
పరమావధిగా నెంచిన మన నెల్లూరు విక్రమ సింహం

శ్రీనేదురుమల్లి జనార్దనరెడ్డి గారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిత్వం సాధించి నెల్లూరు వారికి గర్వకారణమైనందుకు
అభినందనలు, శుభాకాంక్షలు అందజే స్తున్నాము



పి.మాల కొండారెడ్డి
విజేత వైన్స్
నెల్లూరు

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి
హోటల్ శివప్రియ
మల్లికార్జున ఫైనాన్స్
నెల్లూరు.

పినాకిని తీరం (2 పేజి కొరవ)

అయ్యగారు ప్రారంభించి వదలిపోయిన ప్రజాస్వామిక కార్యక్రమాలన్నీ పూర్తయి పిన్నటి వృద్ధి మార్గే జనార్దనరెడ్డికి ముఖ్యమంత్రిత్వం అనేది మొళ్ళ లేసుకోవాలి. పదవులనిన మార్గం కూడా ముఖ్యమయినదే అవుతుంది.

జనార్దనరెడ్డి ధ్రుతేకాదు శ్రేష్ఠ కాకినాడా: పిటిని సమర్థవంతంగానే ఎదుర్కొగలడని విశ్వసించవచ్చు. జయాపజయాలు విజయాలేవి అందాం! జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి పంచిన వరుసతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తాం!

మన బాధ్యతావుంది!

ముఖ్యమంత్రిగా శ్రీజనార్దన రెడ్డి కీర్తి పంతంగా పనిచేయాలంటే అందుకు మనం అంటే ఆయన అభిమానులు, అనుచరులు సహచరుల బాధ్యతకూడా ఎంతో వుంది. ఆయన ఆ పదవిలో కుదురుకుని హాయిగా పూసిని పిల్చుకునే పద్ధతిగా ఆయనచేత చేయకూడని పనులు చేయించడానికి, తమ్ముడారి పెట్టించడానికి, వత్తిడేసి తేవడానికి పూనుకోకుండడం, ఆయన్ని బాధించకుండడం 'ఆయన శ్రేయాన్ని కోరేవారు చేయాల్సిన పని. జిల్లాలో మంచి పేరువుంటే, జిల్లాలో బలపడితే రాష్ట్రంలో కూడా బలపడివుంటారు. లేకుంటే దీని ప్రభావం రాష్ట్రమంతటా పరివ్యాప్త మవుతుంది. గతానుభవం అదే!

అధికారానికి వచ్చిన తర్వాత అందరూమనవాళ్లే. అసలు కంటే వడ్డీ మరీ ఆత్మీయంగా, ఆకర్షణీయంగా వుంటుంది. కార్యార్థులు ఎప్పుడూ అధికారంలో వున్నవారి కనుసన్నలలో వుంటారు. అడుగులకు మడుగు లొత్తుతుంటారు. ఎక్కడకుపోయినా ప్రత్యక్షమవుతుంటారు. ముందువరుసలో నిలబడుతుంటారు. అంతా తమదన్నట్లు వ్యవహరిస్తుంటారు. ప్రమాదమంతా అటువంటి వారివల్లనే. ఎవరు ఎటువంటివారైంది ఈ ఎనిమిదేళ్ల అనుభవంతో జనార్దనరెడ్డి కాని వదపోరు.

